మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :126 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 02-10-2024 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## తెలంగాణకు రూ. 416.8 కోట్ల సాయం.

### ప్రధాని మోదీ, అమిత్ షాకు కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ముంచెత్తిన వదరల కారణంగా లక్షలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయి. తినడానికి తిండిలేక, నిలువ నీడ లేక బాధితులు అల్లాడిపోయారు. ఈ నేపథ్యంలో ఇబ్బందులు పడ్డ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం వరద సాయం విడుదల చేసింది. ఈ క్రమంలోనే తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు వరద సాయం అందించిన కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతోపాటు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి.మొత్తం 14 రాష్ట్రాలకు రూ.5,858.60 కోట్లు విడుదల చేసింది కేంద్ర హెూంశాఖ. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1,036 కోట్లు కేటాయించింది. అలాగే తెలంగాణకు రూ. 416.80 కోట్లు వరద సాయంగా అందించింది. ఇక తెలుగు రాష్ట్రాల్లోనూ.. వరదలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఖమ్మం, విజయవాడ నగరం అతలాకుతలమయ్యాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు, వరదలు కారణంగా ఇబ్బందులు పడిన రాష్ట్రాలకు కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ వరద సాయం విడుదల చేసింది. ఈ క్రమంలోనే మొత్తం 14 రాష్ట్రాలకు రూ. 5,858.60 కోట్లు విడుదల చేసింది కేంద్రం. ఈ మేరకు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ కేంద్ర కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు. "ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రాష్ట్రాలకు అచంచలమైన మద్దతు ఇచ్చినందుకు నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను." అని రాసుకొచ్చారు. "తెలంగాణ రాష్ట్రానికి రూ. 416.80 కోట్లతో సహా 14 వరద ప్రభావిత రాష్ట్రాలకు సకాలంలో నిధులు విడుదల చేయడం వల్ల పునరావాస ప్రయత్నాలను వేగవంతం చేయడంతోపాటు అవసరమైన సామాగ్రి బాధిత వర్గాలకు వేగంగా చేరేలా చేస్తుంది." అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు

## ఆర్టీసీలో త్వరలో 3 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం.




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, అక్టోబర్ 1: తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీలో త్వరలో 3 వేల ఉద్యోగాలకు ప్రకటన వెలువరించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తాజాగా కరీంనగర్‌లో 33 విద్యుత్ బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ మేరకు వెల్లడించారు. ఆయన ఇంకా ఈ విధంగా మాట్లాడారు. ఇప్పటివరకు ఎంతో మంది మహిళలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. మహిళా శక్తి, మెప్మా ద్వారా మరిన్ఇన ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తామన్నారు.అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ, కారుణ్య నియామకాలపై దృష్టి పెడతామని చెప్పారు. విద్యుత్ బస్సుల కొనుగోలుకు జేబీఎం సంస్థతో ఆర్టీసీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ విద్యుత్ బస్సు సర్వీసులను నడపాలన్నదే తమ ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు హైదరాబాద్ రింగ్ రోడ్డు లోపల డీజిల్‌తో నడిచే బస్సు ఒక్కటి కూడా ఉండకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాపాలన ఏర్పడిన తర్వాత విప్లవాత్మక మార్పులు చేస్తూ ఆర్టీసీని దినదినాభివృద్ధి చేస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు.




తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతు కమ్మ పండుగ. తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు వైభవంగా జరుపుకునే వేడుక. బతుకమ్మ అంటే ప్రకృతి కూడా పులకరిస్తుంది. పండగ వేళ తెలంగాణ లోగిళ్లు పూల వనాలను తలపిస్తాయి. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారు. బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే పూల జాతరను అట్టహాసంగా జరపుకోవడానికి జిల్లాలోని మహిళలు సిద్ధమయ్యారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు గౌరమ్మ ఉయ్యాలో... పాడిపంటలను ఉయ్యాలో... చల్లంగా చూడమ్మ ఉయ్యాలో... అంటూ ఆటాపాటలతో సందడి చేయనున్నారు.

**ఆడపడుచులు ఎదురుచూసే సంబరం**

పండుగలు పబ్బాలు, నోములు, వ్రతాలు సంవత్సరం పొడవునా జరుపుకుంటున్నా బతుకమ్మ వేడుకను మాత్రం ఆడపడుచులు ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. తొమ్మిది రోజులపాటు ఆటాపాటలతో సాగిపోయి దసరాకు రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మతో ముగిసే పండుగ కోసం ఆడ పడుచులు ఎదురు చూస్తారు.

**ప్రకృతి పులకరించే**

బతుకమ్మ పండుగ రోజులు పల్లెబాటలకు ఇరువైపులా పసుపు పారబోయిసినట్లుగా తంగేడు పూస్తుంది. ఏ దిక్కున చూసినా కట్ల పూలు పలక రిస్తాయి. ప్రతి ఇంటా మందారాలు, గన్నేరు పూలు వికసిస్తాయి. గుమ్మడి నేలంతా పరుచుకుంటుంది. సద్దుల బతుకమ్మకు మగవారంతా తంగేడు, గునుగు పూలను పచ్చిక బయల్లలోంచి సేకరించి తీసుకొస్తారు. ఇంటిల్లి పాది ఎంతో ఉత్సాహంగా బతుకమ్మను పేరుస్తారు. ఇలా చివరి రోజున పెద్ద బతుకమ్మ పేర్చి ప్రధాన కూడళ్లలో గౌరి దేవిని కీర్తిస్తూ ఆడ పడుచులు బతుకమ్మ ఆడుతారు. చీకటి పడుతున్న వేళ ఊరి శివారులోని వాగులు, చెరువుల వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేస్తారు. రకరకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఆడ పడుచులు పల్లెంలో తెచ్చిన నీటితో వాయినాలు ఇచ్చుకుంటారు.

**రోజుకో పేరు.. ఫలహారం**

బతుకమ్మకు రోజుకో పేరుతో పిలుచుకుంటూ ఫలహారాన్ని సమర్పిస్తారు. మాపటేల ఆటపాటలతో రకారకాల ఫలహారాలు బతుకమ్మకు సమర్పించి వాయనాలుగా ఇచ్చి పుచ్చుకుంటారు. వల్లెల బాధలను, గాథలను, మంచీచెడులను తెలియజెప్పే పాటలతో గడిపే మహిళలు గౌరమ్మకు అందించే ఫల హారాలు ఇలా ఉంటాయి..

**మొదటి రోజు :** ఎంగిలిపూల బతుకమ్మగా పేరుస్తారు. ఈ రోజు నువ్వులు, బెల్లం, మొక్కజొన్న పేలాలు నైవేద్యంగా సమర్పిస్తారు.

**రెండో రోజు :** అటుకుల బతుకమ్మ. సప్పిడి పప్పు, బెల్లం, అటుకుల ప్రసాదం.

**మూడో రోజు :** ముద్దపప్పు బతుకమ్మ. ముద్దపప్పు బెల్లం, పాలు.

**నాలుగో రోజు :** నానబియ్యం బతుకమ్మ. నానిన బియ్యం, పాలలో నానబెట్టిన బియ్యంపిండితో బెల్లం కలిపి ప్రసాదం చేస్తారు.

**ఐదో రోజు :** అట్ల బతుకమ్మ. బియ్యం నానబెట్టి దంచి తీసిన పిండితో తయారు చేసిన అట్లు ప్రసాదంగా తీసుకెళ్తారు.

**ఆరో రోజు :** అలిగిన బతుకమ్మ. కొన్ని చోట్ల బతుకమ్మను పేర్చడం, ఆడడం చేయరు. ఆ రోజు బతుకమ్మ అలిగిందని అతివలు విశ్వసిస్తారు. ఒకవేళ బతుకమ్మ ఆడినా ప్రసాదం చేయరు.

**ఏడో రోజు :** వేపకాయల బతుకమ్మ. సకినాలు చేసే పిండిని వేపకాయలంత పరిమాణంలో ముద్దలా చేసి నూనెలో వేయించి ప్రసాదం చేస్తారు. పప్పు బెల్లం కూడా తయారు చేస్తారు.

**ఎనిమిదో రోజు :** వెన్నముద్దల బతుకమ్మ. నువ్వులు, వెన్న బెల్లం, నెయ్యితో చేసిన ఫలహారం.

**తొమ్మిదో రోజు :** పెద్ద బతుకమ్మ. చివరి రోజు సద్దుల బతుకమ్మగా పిండి వంటలతో ఉత్సాహంగా గడుపుతారు. రకరకాల పిండి వంటలతో పోటీ పడతారు. ఇంటిల్లి పాది బతుకమ్మను సాగనంపుతారు.

## తెలంగాణ సర్కార్ సీరియస్..



నమస్తే హైదరాబాద్ : ఇటీవల సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతున్న వార్తలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. అభ్యంతరమైన భాషతో కొందరు నేతలను టార్గెట్ చేసి వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వీడియోలు ప్రత్యక్షమవుతున్నాయి. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ కాంగ్రెస్ నేతలను టార్గెట్‌గా చేసుకొని పెడుతున్న వీడియోలను వైరల్ చేస్తుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని సీరియస్‌గా తీసుకుంది. అదే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్న యూట్యూబ్ ఛానెల్స్‌పై కఠినంగా వ్యవహరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.వాస్తవ పరిస్థితులకు భిన్నంగా అసత్య ప్రచారాలు చేస్తూ పలు అంశాలకు కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసి కొన్ని యూట్యూబ్ ఛానల్ అదేపనిగా వీడియోలు తీస్తున్నారు. వీటితోపాటు తమకు అనుకూలమైన ప్రాంతాలకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పించడమే ధ్యేయంగా పెట్టుకొని, నోటికి వచ్చినట్లు కాంగ్రెస్ నాయకులను తిట్టిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో అలాంటి యూట్యూబ్ ఛానల్స్‌పై మరింత కఠినంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ సర్కార్ రెడీ అయ్యింది. అలాంటి వీడియోలు పోస్ట్ చేస్తున్న వారిపై సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. గత కొద్ది రోజులుగా హైడ్రా పై తీవ్రస్థాయిలో ఫేక్ వీడియోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఎక్కడ కూల్చివేతలు జరిగినా వాటిని హైడ్రాకు అంటగట్టిస్తున్నారు. కొన్నిచోట్ల హైడ్రాకు ఎలాంటి సంబంధం లేనప్పటికీ అక్కడ కూలుస్తున్న రెవెన్యూ అధికారులను వదిలేసి వాటికి హైడ్రాకు ముడి పెడుతున్నారు. ఫలితంగా ఆక్రమణల తొలగింపు, మూసి ప్రక్షాళన కార్యక్రమాలపై హైడ్రా పై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు మరింత దిగజారి బాధితులు మాట్లాడిన దుర్భాషను ఎలాంటి ఎడిటింగ్ లేకుండా యూట్యూబ్ లలో అప్లోడ్ చేస్తూ వైరల్ చేసి ట్రెండింగ్ లో ఉండేలా చూస్తున్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు సీఎం రేవంత్ బతుకమ్మ శుభాకాంక్షలు

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ : తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అన్నారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ అందరూ కలిసి పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి కష్టాలను తొలగించాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

## ఆనంద్ జ్యోతి స్కూల్లో బతుకమ్మ ఉత్సవాలు



మేడిపల్లి అక్టోబర్ 1 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఆనంద జ్యోతి స్కూల్లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి తీరక పూలతో బతుకమ్మను పెంచి ఆటపాటలతో ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు ఆదరణ పెరిగిందని మా పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు సంతోషంగా పాల్గొన్నారు. ఈ బతుకమ్మ పండుగకు ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉంది ప్రకృతిలో లభించే పూల మొక్కల నుండి బతుకమ్మ చేసి ఈ బతుకమ్మ ప్రజలను చెరువుకు చేనులకు అనుబంధం కలిగి ఉంటుందని, ప్రతి ఒక్కరు కూడా బతుకమ్మను ఘనంగా జరుపుకోవాలని అని అన్నారు.

## వెంపటి ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 01: ముందస్తుగాబతుకమ్మ సంబరాలు తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయినులు స్వయంగా తీరొక్క పూలతోబతుకమ్మలు పేర్చి చప్పట్లతో,కోలాటంతో పాటలు పాడుతూ డాన్సులు చేశారు. తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని సంస్కృతిని విద్యార్థులకు తెలియుజేయడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే విశేష పండుగనీ, ప్రకృతిని,పూలను ఆరాధించే గొప్ప పండుగ అని అన్నారు .విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ముందస్తు దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, పాలకురి జ్యోతి ,మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు,



శీలోజు రమాదేవి, అబ్బగాని మంజుల పాల్గొన్నారు.

## నారపల్లి 17వ వార్డులో హెూమియో ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించిన కొండల్ రెడ్డి




పోచారం అక్టోబర్ 1(నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి 17వ వార్డులోనీ కమ్యూనిటీ హాలు వద్ద ప్రాంతీయ హెూమియోపతి పరిశోధన సంస్థ హబ్సిగూడ వారి ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దాదాపు 106 మంది ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు.కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి , కౌన్సిలర్ సురివి సుధాలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్లు హిమ బిందు, దీప్తి గిల్లా, సాయి కిరణ్, ప్రసన్న ,వివిధ కలనిల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ ఆధ్వర్యంలో, మంగళవారం ఉపాధ్యాయుల బృందం పాఠశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బృందం మాట్లాడుతూ, శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ లో పాఠశాలలో ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులతో బతకమ్మ పండగ జరుపుకుంటున్నాం, బతకమ్మ పండగ అంటేనే ఆడపిల్లలకు పెద్ద పండుగని అందుకు తీరొక్క పువ్వుతో బతుకమ్మ అందంగా పేర్చి ఆటపాటలతో బతుకమ్మ ఆడుతామని తెలిపారు, ఈ కార్యక్రమంలోని, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు

## గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలి....

### జోనల్ కమీషనర్ ను కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మంగళవారం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్,రాయదుర్గం,నల్లగండ్ల హుడా కాలనీ,నానక్ రామ్ గుడా లలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ను కోరారు..గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కోరారు.. దీనికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా



చర్చించారు పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ ని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఈఈ దుర్గాప్రసాద్,డిఈ విసాలాక్షి,డీఈ ఆనంద్, ఏఈ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్ యాదవ్,ఉపాధ్యక్షులు రాయుడు,సీనియర్ నాయకులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కాజిపేట్ తాళ్ల పద్మావతి కాలేజ్ లో బతుకమ్మ సంబరాలు



కాజిపేట్ అక్టోబర్ 1 ( నమస్తే హైదరాబాద్ ) కాజీపేటలోని తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అటానమస్ మరియు తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ స్కూల్ నందు మంగళవారం దసరా ఉత్సవాలను బతుకమ్మ పండుగ తో ప్రారంభించారు ఈ సంబరాలలో నర్సరీ విద్యార్థి నుంచి పీజీ చదువుతున్న విద్యార్థి వరకు వారి తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు విద్యార్థుల సాంప్రదాయ దుస్తులు ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ప్రతి ఒక్క విద్యార్థి ఈ పూల పండుగలో బతుకమ్మల ప్రతిమలను అందంగా అలంకరించుకునేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యాసంస్థల యాజమాన్యం ఏర్పాటు చేసిన పోటీలలో విద్యార్థులు బృందాలుగా ఏర్పడి బతుకమ్మలతో పోటీపడ్డారు పోటీలలో గెలిచిన స్కూల్ విద్యార్థులకు మరియు కాలేజ్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు అనంతరం విద్యార్థులంతా ఆటపాటలు మరియు నృత్యాలతో సందడి చేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీమతి తాళ్ల చైతన్య వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయలక్ష్మి పాఠశాల కోఆర్డినేటర్ అఫ్జల్ ఉన్నిసా అధ్యాపకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## యువత రక్తదానం చేయడం అభినందనీయం-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, అక్టోబర్ 1 (నమస్తే హైదరాబాద్) ఆపదలో ఉన్నవారికి దాతలు రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ లో అహ్మదీయ, నేతాజీ యువ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఉపయోగపడే విధంగా యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చేవిధంగా ప్రోత్సహించిన నిర్వాహకులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. తలసేమియా వ్యాధిగ్రస్థులకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాభై మంది యువకులు రక్తదానం చేసి రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ విజయేందర్ రెడ్డి, అహ్మదీయ యూత్ అసోసియేషన్ నాయకులు ఆసిఫ్, రెడ్ క్రాస్ ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## మాదిగ కుల సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం

కాజిపేట్ అక్టోబర్ 1 ( నమస్తే హైదరాబాద్) గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 44, 45 డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామ మాదిగ కుల సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకాన్ని మంగళవారం కుల పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది, నూతన అధ్యక్షులుగా బస్కే వెంకటస్వామి, యూత్ అధ్యక్షులు బస్కే రవి, ఉపాధ్యక్షులు బస్కే రాజేందర్, ప్రధాన కార్యదర్శి బస్కే భద్రయ్య, కోశాధికారి బస్కె నాగరాజు, కార్యదర్శులు సాగర్, అనిల్, సాంబరాజు, సంయుక్త కార్యదర్శులు బండారి రాజయ్య, మధు, ప్రచార కార్యదర్శి బాస్కెట్ ఇంద్ర, రాహుల్, రఘు, అనిల్, ముఖ్య సలహాదారులుగా బస్కే మహేష్, బస్కే దశరథం లను ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కులస్తులు పాల్గొన్నారు..




# టిజీఎస్ మండల అధ్యక్షులుగా నర్మెట వేణుగోపాల్ గౌడ్



కాజేపేట, అక్టోబర్ 01 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ గౌడ సంఘం కాజిపేట మండల అధ్యక్షులుగా నర్మెట వేణుగోపాల్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి నియమించారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ లో ఉన్నటువంటి గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి సేవలను గుర్తించి తెలంగాణ గౌడ సంఘం కాజిపేట మండల అధ్యక్షులుగా నర్మెట వేణుగోపాల్ గౌడ్ నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి , తెలంగాణ గౌడ సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు, సంక్షేమం కోసం గౌడులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగోని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బయ్యాగోని కుమారస్వామి గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, జనగాం రమేష్ గౌడ్, హరీష్ గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పేదలకేనా బడా బాబులకు వర్తించవా..!



బాలగోని వెంకటేశ్ గౌడ్
10 వ వార్డు కౌన్సిలర్
పురపాలక సంఘం, పోచారం,
మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా

సెల్: 9177060999

తేది: 1/10/24

To,
The Municipal commissioner,
Pocharam Municipality,
Ghatkesar Mandal,
Medchal-Malkajgiri.

Sub: Unauthorised extra floor Construction in Sy No: 28 Plot No 24-Pocharam Municipality

Dear Sir,

This is to get your kind notice that to regulate the unbaled unauthorised construction within the Pocharam municipality limits and request you to inspect all the ongoing construction within Sy No 28 Plot No 24 National Highway Service road Annojiguda as visuals on site doesn't attract any setback rules,extra unauthorised floors and other norms set by TS BPASS and there is water pipeline under the construction.They took two individual permission 1329117/POCH/0614/2023 & 2329110/POCH/0613/2023 and constructed one building in the whole land. Owner is seeking for House Number for this illegal Construction please avoid it and demolish it immediately.

Hence request you to initiate action against violating the building rules.

Thanking You

BALAGOUNI VENKATESH GOUD
Councillor 10th Ward
Pocharam Municipality, Medchal Malkajgiri Dist

POCHARAM MUNICIPALITY
01/10/2024
MEDCHAL MALKAJGIRI DIST



### కౌన్సిలర్ బాలగౌని వెంకటేష్ గౌడ్ ..
### అక్రమ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు

పోచారం అక్టోబర్ 1 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో వరంగల్ హైవే సర్వీస్ రోడ్డు సర్వే నెంబర్ 28 ప్లాట్ నెంబర్ 24 అన్నోజిగూడ లో జరుగుతున్న భారీ అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచారం మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ బాల గౌని వెంకటేష్ గౌడ్ పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు అనేది పేదల కేనా బడా బాబులకు వర్తించవా, కళ్ళముందే ఇంత పెద్ద అక్రమ నిర్మాణం కనిపిస్తున్న అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. అక్రమ నిర్మాణాలతో బహుళ అంతస్తులు నిర్మిస్తున్న ఇలాంటి అక్రమ నిర్మాణాలను అడ్డుకొని భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు.

# అమెరికా బతుకమ్మ ఉత్సవాలలో మన భువనగిరి బిడ్డ..!

డాక్టర్ ఎం సంజీవ్ చౌహాన్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుపు బతుకమ్మ ఉత్సవాలలో మన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జంపల్లి గోగిలి తండాకు చెందిన డా. మూడవత్ సంజీవ్ చౌహాన్ భిక్షు నాయక్ తో కలిసి పాల్గొన బోతున్నారు,సంజీవ్ చౌహాన్ నిరుపేద బంజారా కుటుంబం లో దామయ్య, మరోని దంపతులకు జన్మించి గిరిజన హాస్టల్ ఆలేరులో ఐదవ తరగతి వరకు గిరిజన గురుకుల పాఠశాల మిర్యాలగూడ యందు పదవ తరగతి దిల్ సుఖ్ నగర్ శ్రీ అరబిందో జూనియర్ కళాశాల యందు ఇంటర్ భువనగిరి ఆరోరా ఇంజినీరింగ్ కళాశాల యందు బి టెక్ పూర్తి చేశారు,నీతి అయోగ్ తరుపున సోషల్ వర్క్ యందు గౌరవ డాక్టరేట్ పట్ట పొందారు,తెలంగాణ ఉద్యమ సమయం లో తన పెద్దమ్మ కొడుకు అయినా కళాశ్రీ భిక్షు నాయక్ సింగర్ ప్రేరణ తో తను కూడా కళారంగం వైపు ఆసక్తి పెంచుకుని ఎన్నో వేదికలపైన పాటలు పాడారు, తెలంగాణ రాష్ట్రము వచ్చిన తరువాత అప్పటి ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన ఉద్యోగం యందు ఉద్యోగం పొంది యాదాద్రి జిల్లాలో విధులు నిర్వహి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో డి పి ఆర్ ఓ సీసీ గా రెండు సంవత్సరాలు విధులు నిర్వహించడం జరిగింది, అమెరికా వెళ్లి పాటలు పాడాలి అనే కోరిక కలగానే మిగిలి పోతుంది అనే క్రమంలో పెద్దలు పైళ్ల మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న టి ఏ టి ఏ కమిటీ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి , నవీన్ రెడ్డి జనరల్ సెక్రటరీ శ్రీమతి కవిత రెడ్డి గార్లు ఇన్విటేషన్ పంపించడం తో డా. సంజీవ్ చౌహాన్ (సంజీవులు ) కళసాకారం అయింది అని హర్షం వ్యక్తం చేశారు,టికెట్ కోసం తమ వంతు సహాయం అదించిన డిసిటివో పి. భీమ్లా నాయక్ సార్, ర్యాకల శ్రీనివాస్, డాగుగులోత్ రవి నాయక్, శ్రీలత బద్రునాయక్ మరియు కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ గార్లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా ను కలిసిన కాంగ్రెస్ నాయకులు ఉల్లం గుండ్ల రాజు,

నమస్తే హైదరాబాద్ : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా ను మంగళవారం మన్ననూరులో కలిసిన నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఉల్లం గుండ్ల రాజు,అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ కృషితో నల్లమల ప్రాంతానికి పర్యాటక శోభ తీసుకుని రావడానికి ప్రభుత్వం చర్యలకు పూనుకుందని, గిరిజనులకు జీవనోపాధి కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని ఉల్లంగుండ్ల రాజు అన్నారు.నల్లమల ప్రాంతంలోని ప్రసిద్ధి చెందిన ప్రాంతాలను సందర్శించడానికి వన్యప్రాణులను తిలకించడానికి ప్రభుత్వ ఏర్పాటు చేసిన జంగల్ సఫారీ మూడు నెలల విరామం తర్వాత నేడు మంత్రివర్యులు ప్రారంభిస్తున్నారని తెలిపారు.వైద్య వృత్తికి వన్నె తెస్తూ నల్లమల ప్రాంతంలో నిరుపేదలకు ఉచిత శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్న ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజా సేవలను మంత్రి కీర్తించినట్లు తెలిపారు.ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు చేపడుతూ నల్లమల ప్రాంతంలోని సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నదని వివరించారు.



# మాస్టర్ జీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




కాజీపేట, అక్టోబర్ 01 (నమస్తే హైదరాబాద్) మడికొండ మాస్టర్ జీ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను పట్టుకుని విద్యార్థులు సందడి చేశారు. బతుకమ్మ పాటలను అనుగుణంగా నృత్యాలు చేస్తూ అలరించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షీలో మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ శిరీష, ఏవో రమేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనసు, సమాజం స్వచ్ఛంగా ఉండాలి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు




నమస్తే హైదరాబాద్ : మహాత్మాగాంధీ ఆశించిన స్వచ్ఛభారత్ కల సాకారం కావాలంటే సమాజంతో పాటు ప్రతీ వ్యక్తి మనసు కూడా స్వచ్ఛంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు.

రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు, అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

అనంతరం జిల్లా కోర్టు నుంచి ర్యాలీగా బయలుదేరి మునిసిపల్ పార్క్ వద్ద ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ...

మహాత్మా గాంధీజీ కలలు కన్న భారత దేశాన్ని ముందుకు సాగి పోవాలంటే యువత ముందు ఉండాలని ఆయన సూచించారు.

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పై దృష్టి పెట్టాలని కోరారు.

కేవలం ఒక్కరోజు మాత్రమే కాకుండా ప్రతీరోజు స్వచ్ఛత కోసం కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మిగతా న్యాయమూర్తులతో కలిసి శుభ్రం చేశారు.

సినియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ...

ప్రజలందరూ మహాత్మా గాంధీజీ ఆదర్శంగా తీసుకొని, ముందుకు పోతే దేశం ప్రపంచ దేశాల మన భారత దేశం ఒక మోడల్ దేశం అవుతుందని ఆమె తెలిపారు.

న్యాయమూర్తులు సబిత, మౌనిక, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థుల పరిశోధన మహిళలకు ఆరోగ్యం పై అవగాహన




నమస్తే హైదరాబాద్ : గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి జరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు అన్నారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని కూనూరు పరిసర వ్యవసాయ క్షేత్రాల్లో భూసారం, ఎరువుల వాడకం, పంటల మార్పిడి, పంటల దిగుబడి , మహిళా వ్యవసాయ కార్మికుల ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యం, సంరక్షణ తదితర అంశాలపై పరిశోధనలు చేశారు. అనంతరం వ్యవసాయ రంగం లోని మహిళలకు ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, గర్భధారణ, పిల్లల పెంపకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు పి. సింధూజ, బి. ఇంద్రాణి, డి.మహేశ్వరి, వి.సాయి నిఖిత, జి. గౌతమి పాల్గొన్నారు.

# సినిమా



## అక్కడ బంగ్లా అమ్మేసింది.. ఇక్కడ కోట్లు పెట్టి కాస్ట్లీ కారు కొనేసింది



బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ గత నెలలో ముంబైలోని బాంద్రాలోని పాలిహిల్‌లో తన బంగ్లాను అమ్మేసిన విషయం తెలిసిందే. దీని తరువాత ఈ బాలీవుడ్ బ్యూటీ కోట్ల విలువైన లగ్జరీ కారును కొనుగోలు చేసింది. కొత్త ల్యాండ్ రోవర్ రేంజ్ రోవర్ ఆటోబయోగ్రఫీ లాంగ్ వీల్‌బేస్ (%ూఔదీ%) మోడల్ కంగనా గ్యారేజీకిచేరింది. ముంబైలోని వర్లీలో ల్యాండ్ రోవర్ డీలర్ అయిన మోడీ మోటార్స్ ఈ కారును డెలివరీ చేసింది. దీనికి సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కంగనా ఇటీవలే పాలి హిల్స్‌లోని తన బంగ్లాను అమ్మేసింది. 2017లో కంగనా ఈ బంగ్లాను రూ.20.7 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ బంగ్లాను స్టార్ చిత్ర నిర్మాణ సంస్థ మణికర్ణికా ఫిల్మ్స్ కార్యాలయంగా ఉపయోగించారు. ఆ తర్వాత బంగ్లా 32 కోట్ల రూపాయలకు అమ్ముడుపోయింది. ఈ ఆస్తిని చూపిస్తూ డిసెంబర్ 2022లో కంగనా ఐసిఐసిఐ బ్యాంక్ నుండి రూ.27 కోట్ల రుణం తీసుకుంది. అయితే కంగన ఈ బంగ్లాను అమ్మేసిందని వార్తలు వెల్లువెత్తాయి.. కాగా ఈ బంగ్లాను ఎవరు కొనుగోలు చేశారన్న సమాచారం లేదు. ఆ తర్వాత రకరకాల వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో కంగనా మూడు కోట్లకు పైగా ఖర్చు చేసి కారును సొంతం చేసుకుంది.ఇదిలా ఉంటే కంగనా నటిస్తున్న 'ఎమర్జెన్సీ' సినిమాకు సంబంధించి వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. సినిమాలో సీబీఎఫ్‌సీ సూచించిన భాగాలను తొలగించేందుకు నటి-నిర్మాత కంగనా రనౌత్ అంగీకరించినట్లు సెన్సార్ బోర్డు హైకోర్టుకు తెలియజేసింది. చిత్ర సహ నిర్మాతలు జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన సెన్సార్ బోర్డు ఈ విషయాన్ని బాంబే హైకోర్టుకు తెలియజేసింది. ఈ చిత్రానికి సెన్సార్ సర్టిఫికేట్ జారీ చేసేలా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను ఆదేశించాలని కోరుతూ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ హైకోర్టును ఆశ్రయించింది. వాస్తవానికి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 6న విడుదల చేయాలని అనుకున్నారు. కానీ సెన్సార్ సర్టిఫికేట్‌కు సంబంధించిన వివాదం కారణంగా విడుదల ఆలస్యమైంది. రిపోర్ట్స్ ప్రకారం, సెన్సార్ బోర్డ్ ఈ చిత్రానికి 13 కట్స్ సూచించింది. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి కంగనా రనౌత్ స్వయంగా దర్శకత్వం వహించారు.

## కలబందతో మెరిసే అందం మీ సొంతం..



అలోవెరాలో %ూ, జ, జు% విటమిన్లు , ఫోలిక్ యాసిడ్, కోలిన్, %దీ1, దీ2, దీ3, దీ6, దీ%12 విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, క్రోమియం, సెలీనియం, సోడియం, ఐరన్, పొటాషియం వంటి దాదాపు 20 రకాల ఖనిజాలు ఉంటాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ఆయుర్వేదంలో కలబందకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో వ్యాధుల నివారణకు దీనిని ఔషధంగా వినియోగిస్తారు. కాబట్టి అలోవెరా జెల్ ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం..అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

అలోవెరా జెల్ ముఖంపై ఫైన్ లైన్స్ సమస్య నుంచి బయటపడటానికి సులభమైన పరిష్కారం. దీన్ని చేతులు, ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంలో కొల్లాజెన్ స్థాయిలు పెరిగి చర్మం మెరుస్తుంది. దీన్ని రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.

సూర్య కిరణాల నుంచి రక్షణ

అలోవెరా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల దద్దుర్లు, ముఖం వాపు నుండి ఉపశమనం పొందవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల సూర్యకిరణాలు చర్మంపై ప్రభావం చూపవు. బయట ఎక్కువ పని చేసే వారు ఇంటికి వచ్చిన తర్వాత అలోవెరా జెల్‌ని ముఖానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.మొటిమల నివారణ

రాత్రిపూట అలోవెరా జెల్‌ను ముఖానికి రాసుకుంటే ముఖ రంధ్రాలలో పేరుకుపోయిన దుమ్మును పోగొట్టి ముఖంపై మొటిమలను నివారించవచ్చు. ముఖంపై విడుదలయ్యే అధిక నూనె మొటిమలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిల్లో చర్మం నుంచి అదనపు నూనెను తొలగించడానికి అలోవెరా జెల్ ఉపయోగపడుతుంది.

## కేవలం రూ.10 బంగారంపై పెట్టుబడి పెట్టవచ్చు..

భారతయులకు బంగారానికి విడదీయరాని బంధం ఉంది. భారతీయుల వద్ద ఉన్న బంగారం నిల్వలు ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో ఉన్న బంగారం కొన్ని దేశాల కంటే ఎక్కువ ఉంటుంది.. ఇది అధికారికంగా తేల్చిన లెక్కలు.. అనధికారికంగా దేశంలో బంగారం ఎంత ఉందొ ఎవరూ చెప్పలేరు అని అంటారు. అయితే మారుతున్న కాలంతో పాటు మనుషుల ఆలోచనల్లోనూ మార్పులు వచ్చాయి.. ఒకప్పుడు బంగారం అంటే నగలు కోసం మాత్రమే అది ఒక స్టేటస్ సింబల్ గా భావించేవారు.. ఇప్పుడు బంగారం ఒక పెట్టుబడిగా పరిగణిస్తున్నారు. అయితే అందరికీ బంగారంపై పెట్టుబడి పెట్టాలని ఉన్నా.. ఖరీదైన లోహం కావడంతో కొంతమంది పెట్టుబడి విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. అలాంటి వారికోసం ఈ రోజు మేము ఒక గుడ్ న్యూస్ చెప్పబోతున్నాం..ఎవరైనా తక్కువ డబ్బులతో బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకుంటే %ూష్ట్రశీఅవూవ% మైక్రో సేవింగ్స్ ప్లాట్‌ఫారమ్ జార్ సహకారంతో డైలీ సేవింగ్స్ అనే కొత్త ప్రోడక్ట్ ని ప్రారంభించింది. ఈ ప్రోడక్ట్ సహాయంతో వినియోగదారులు ప్రతిరోజూ 24



క్యారెట్ల డిజిటల్ బంగారంలో చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టవచ్చు. కంపెనీ చెప్పిన ప్రకారం ఈ కొత్త ప్రోడక్ట్ ద్వారా వినియోగదారులు ప్రతిరోజూ డిజిటల్ బంగారంలో కనీసం రూ. 10 నుంచి గరిష్టంగా రూ. 5,000 వరకూ పెట్టుబడి పెట్టవచ్చు. దీనితో ప్రజలు క్రమంగా డబ్బు ఆదా చేసే అలవాటును పెంపొందించుకోవచ్చు. డైలీ సేవింగ్స్' ప్రోడక్ట్ స్ట్రీమ్ గోల్డ్ టెక్ సొల్యూషన్ సహాయంతో నిర్వహించబడుతుంది. ఇది కేవలం 45 సెకన్లలో డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టడానికి వినియోగదారులకు అనుమతిస్తుంది.

## రోహిత్‌ను ప్రశంసించిన బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్..




టీమిండియా కాన్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. తొలి మూడు రోజులు వర్షం కారణంగా నిరాశలో ఉన్నా క్రికెట్ అభిమానులకు కిక్కు ఇచ్చేలా టీమిండియా ఆటగాళ్లు అదరగొట్టాడు. మొదటి నుంచి సంచలన నిర్ణయాలతో టీమిండియా అందరి దృష్టిని ఆకర్షించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకొని రోహిత్ సేన సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత భారత్ 4వ రోజు 285/9 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. ఈ మ్యాచ్‌లో గెలవడం కోసం భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. రిస్క్ తీసుకొని మ్యాచ్‌ను టీమిండియా ఆటగాళ్లు గెలిపించారు. ఇక టీమిండియా ఆటగాళ్లు బ్యాటింగ్ ఊచకోతే అని చెప్పాలి. కేఎల్ రాహుల్, విరాట్, జైశ్వల్ అద్భుతంగా ఆడారు. కాగా రెండో టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాపై భారత్ ఘన విజయం సాధించిన సందర్భంగా కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మను బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెస్ట్ మ్యాచ్‌ను టీ20లా మార్చడం అంతా ఈజీ కాదన్నారు. అలా మర్చాలంటే చాలా రిస్క్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రోహిత్ నాయకుడిగా అద్భుతంగా లీడ్ చేసినట్లు కొనియాడారు. నాయకుడు అనే వాడు ముందు ఉండి నడిపించాలని, దానికి రోహిత్ సెట్ అవుతాడన్నారు.తాము గౌతమ్ గంభీర్ మ్యాచ్‌ను త్వరగా పూర్తి చేయాలని అనుకున్నట్లు చెప్పారు. కానీ దాన్ని నడిపించడానికి సరైన నాయకుడు అవసరమన్నారు. అలా రోహిత్ టీమ్‌ను లీడ్ చేస్తాడని ప్రశంసించారు. తన తొలి బంతినే రోహిత్ సిక్స్ బాదినట్లు చెప్పారు. ఫాస్ట్ బంతికే షాట్ ఆడడం చాలా డేంజర్ అయిన రోహిత్ దూకుడితో ఆడాడని చెప్పారు. ఓపెనర్లు చాలా బాగా ఆడినట్లు చెప్పారు. దూకుడిగా ఆడాలంటే ముందు కెప్టెన్ దూకుడిగా ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. రోహిత్ ఆటలో దూకుడిని కొనిసాగించి టీమ్‌ను లీడ్ చేసినట్లు పేర్కొన్నారు. చాలా మంది రోహిత్ ఫిట్‌గా లేదని కామెంట్స్ చేస్తున్నారని, కానీ వాటిని రోహిత్ అస్సలు పట్టించుకోడన్నారు. రోహిత్ ఎప్పుడు జిమ్‌లో శ్రమిస్తాడన్నారు. గంభీర్‌తో పాటు రోహిత్ సఫలమైనట్లు చెప్పారు. రోహిత్‌కు టీమ్‌ను లీడ్ చేసే సత్తా ఉందని ప్రశంసించారు. గంభీర్ ప్లాన్‌ను సమర్థవంతంగా రోహిత్ అమలు చేసినట్లు చెప్పారు.

## ఆ టెస్ట్ సిరీస్‌లో ఓపెనర్‌గా రుతురాజ్?

వరుస విజయాలతో ఊపుమీదున్నా భారత్.. అక్టోబర్ 6 నుంచి బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత నవంబర్‌లో ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లు వాళ్ల దేశంలోనే భారత్ ఆడనుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అదరగొడుతున్న యంగ్ ప్లేయర్ రుతురాజ్ గైక్వాడ్‌కు బంగ్లాతో జరిగే టీ20 సిరీస్‌లో భారత్ టీమ్‌లో చోటు దక్కలేదు. దీంతో నెటింట్లో ఈ యువ బ్యాటర్‌కి మద్ధతుగా క్రికెట్ అభిమానులు బీసీసీఐని ప్రశ్నించారు. సెలక్షన్ కమిటీ రుతురాజ్‌ను టీమ్‌లోకి ఎందుకు తీసుకోలేదని, తను అంతర్జాతీయ క్రికెట్‌లో అదరగొడుతున్న ఎందుకు అవకాశం ఇవ్వాలని తీవ్రంగా విరుచుకపడ్డారు. దీంతో టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఈ యువ బ్యాటర్‌కు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నవంబర్‌లో జరిగే ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్‌లో 3వ ఓపెనర్‌గా రుతురాజ్‌ను తేవాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయంలో ఎంత నిజం ఉందో తెలీదు గానీ రుతురాజ్‌కు టెస్ట్ మ్యాచ్‌లో ఛాన్స్ ఇవ్వాలని చూస్తున్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. బంగ్లాదేశ్ టీ 20 సిరీస్‌కి యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌లకు కూడా రెస్ట్ ఇచ్చినప్పటికి రుతురాజ్‌ని ఎంపిక చేయకపోవడం పట్ల క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ నెల న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగనున్న టెస్ట్ మ్యాచులకు రుతురాజ్‌కి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. 2024 ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) కెప్టెన్‌గా రుతురాజ్ వ్యవహరించాడు. సౌత్ ఆఫ్రికా, విండీస్‌లతో టెస్ట్ మ్యాచ్‌లో రుతురాజ్‌కు అవకాశం వచ్చినా దాన్ని అతను అందిపుచ్చుకోలేదనే చెప్పాలి. ఇదిలా ఉంటే నేడు కాన్పూర్‌లో బంగ్లాతో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొదట అందరూ ఈ మ్యాచ్ డ్రా అవుతుందని భావించారు. కానీ టీమిండియా ఈ మ్యాచ్‌ను ఛాలెంజింగ్‌గా తీసుకొని మరి విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభమైనప్పటి నుంచి ఆటకు వర్షం ఆటంకం కలిగించడంతో క్రికెట్ అభిమానులు నిరాశపడ్డారు. అభిమానులకు కిక్కించేలా టీమిండియా ఆటగాళ్లు రసవత్తరంగా ఆడారు. ముఖ్యంగా భారత బ్యాటర్స్ అదరగొట్టారనే చెప్పాలి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..